# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 14-10-2025 పేజీలు : 8




## గ్రీన్ ఫీల్డ్ రైతులకు భూ పరిహారం డిపాజిట్ చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎన్ హెచ్ అధికారులు

హనుమకొండ / దామెర, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి): గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు.

మిగతా 6లో...






## రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

- శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది
- వరంగల్ ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీలకు జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరీశ్,ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

మిగతా 7లో...



3 లో..

## హార్టికల్చర్ జిల్లా కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారి హల్చలా

- కిందిస్థాయి సిబ్బందిని తొక్కేయలని ఆరాటం అని వినికిడి
- సమయ పాలన లేదు తన అనుకున్నదే సమయం

# అక్రమంగా గడి మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం




**రాయపర్తి అక్టోబర్ 13 ప్రజా జ్యోతిః** రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి పరిధిలో గల పురాతన గడి లో గల మట్టిని అక్రమంగా కొంతమంది వ్యక్తులు తరలిస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, అలాగే కొత్త రాయపర్తి గడిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమించుకొని పట్టాలు చేయించుకోవాలని తమ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నట్లు తెలిసిందని, గడి నుండి అక్రమంగా 400 ట్రిప్పుల మట్టిని కూడా తరలించినారని వారిపై చర్యలు తీసుకోవాలనికోరుతూ సోమవారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కరరావు, ముద్రాబోయిన సుధాకర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరె ఎరుకల లాంబాడి బాషాలకు నాయక్ పార్టీ అండ

### -నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబ నాయక్

### -సంగెం మండలంలో జెడ్పీటీసీ ఎంపిటీసీ ఎంపిపి బాషాల ప్రకారంగా ఏకగ్రీవం

**సంగెం,అక్టోబర్13(ప్రజాజ్యోతి):**అరే ఎరుకల లంబాడి భాషాల ప్రకారంగా నాయక్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధారావత్ సాంబనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జడ్పిటిసిగా



చింతలపల్లి గ్రామానికి చెందిన ధారావత్ సాంబ నాయక్ ఎంపీపీగా కుంటపల్లి ఎంపిటీసీ ఆరె భాష ప్రకారంగా తీగరాజుపల్లి ఎంపీటీసీ లంబాడి భాష ప్రకారంగా రంగంపేట ఎంపీటీసీ ఎరుకల భాష ప్రకారంగా గవిచర్ల ఎంపిటీసీ గ్రామాలను పాత రిజర్వేషన్ ప్రకారంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.విరందరికి నాయక్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధరవాత్ సాంబ నాయక్ అన్నారు.

# ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు

**టేకుమట్ల అక్టోబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్ః** తెలంగాణ తొలి శాసన సభాపతిఎమ్మెల్సి సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు,సిరికొండ అభిమానులు మండల కేంద్రంలో,గ్రామాల ల్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు.అనంతరం కేక్ కట్ చేసి,పండ్లు పంపిని చేశారు.అలాగే సిరికొండ మొట్టమొదటి గా స్పీకర్ హెూదాలో జన్మదిన సందర్భంగా మండలంలోని బోర్నపల్లి గ్రామానికి జిల్లా కేంద్రం నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించి నేటికీ 12 సంవత్సరాలు కావడంతో గ్రామస్తులు సిరికొండను గుర్తు చేస్తూ బస్సు డ్రైవరు, కండక్టర్ కు శాలువా కప్పి సన్మానం చేశారు.నియోజకవర్గం లోని అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి,మాజీ సర్పంచి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆకోజు వరదాచారి, తోట సాగర్,పాల శంకర్,బోయిని రజినీకాంత్,కట్ల శ్రీనివాస్,ఎల్లస్వామి గౌడ్,మాదారపు కుమార్,పసరకొండ లక్ష్మణ్,గొల్లెపెల్లి రఘు, విజేందర్ గౌడ్, తుమ్మల నాగరాజు, మామిండ్ల మల్లికార్జున్,మారపల్లి రాయకొముదు, ప్రభాకర్,బందెల శ్రీనివాస్,మచ్చ రాజయ్య,మచ్చ శ్రీకాంత్,నేరేళ్ల చరణ్, రాము,మాట్ల శ్రీను, లడే నవీన్ , తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మాల మహానాడు నియోజక వర్గ ఇంచార్జీ కందుగుల రాజన్నను సన్మానించిన ప్రజా సంఘాల ప్రతినిధులు



**మహాముత్తారం,అక్టోబర్ 13. ప్రజాజ్యోతిః** మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు నియోజవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్నను శాలువాతో సన్మానించారు.ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో దళితులకు ఏఆపద వచ్చిన ఆదుకోవడానికి నావంతుగా సహకరిస్తానని తెలిపారు.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తానని దేశంలో అగ్రవర్ణ పార్టీలు దళితులను విడగొట్టి పాలించే అలోచన చేస్తున్నారని మండిపడ్డారు.మన దళితులు అర్ధం చేసుకొని అందరూ కలిసికట్టుగావుండాలని సూచించారు.ఈకార్యక్రమంలో సీనియర్ మాల మహానాడు నాయకులు లింగమల్ల సడువలి రావ్ మహిళా నాయకులు రమాదేవి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలఅధ్యక్షులు రామగిరి రాజు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మండల నాయకులు రేవెల్లి లక్ష్మణ్ లింగమల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థుల ఎంపిక



**పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)ః** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీలో నిర్వహించిన రాష్ట్ర ఎంపిక ట్రయల్స్‌లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ ట్రయల్స్‌లో మొత్తం 80 మంది పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకడమీ విద్యార్థులు వివిధ వయో విభాగాల్లో అగ్రస్థానాలు సాధించారు. అండర్-19 విభాగంలో పి. వినయ్ (1వ ర్యాంక్), ఎం. అజయ్ (3వ ర్యాంక్), బి. కరుణాకర్ (4వ ర్యాంక్), అండర్-19 బాలికల విభాగంలో టింకీ (1వ ర్యాంక్) నిలిచారు. అండర్-17 బాలుర విభాగంలో బి. వినయ్ (1వ ర్యాంక్), అశ్విత్ (2వ ర్యాంక్), అవినాష్ (3వ ర్యాంక్), రామ్‌చరణ్ (4వ ర్యాంక్), అండర్-17 బాలికల విభాగంలో బి. మానస (1వ ర్యాంక్), పి. ఉషారాణి (2వ ర్యాంక్) ప్రతిభ కనబరిచారు. అండర్-14 బాలుర విభాగంలో బి. సిద్ధు (4వ ర్యాంక్), బాలికల విభాగంలో సహస్ర (1వ ర్యాంక్) నిలిచారు. అండర్-14 రికర్వ్ విభాగంలో సాత్విక్ (1వ ర్యాంక్), యమన్ (3వ ర్యాంక్), చేతన్ (4వ ర్యాంక్), అలాగే అండర్-17 రికర్వ్ విభాగంలో జగన్ (1వ ర్యాంక్), అభిరామ్ (2వ ర్యాంక్) ప్రతిభ కనబరిచారు. ఈ రాష్ట్ర ఎంపిక ట్రయల్స్ అక్టోబర్ 12, 2025న ఎస్‌జిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య మరియు ఆర్డీఎఫ్ ప్రిన్సిపాల్ ఎ. జనార్ధన్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తయ్యాయి. విద్యార్థుల ప్రతిభను తీర్చిదిద్దడంలో ఆర్చరీ కోచ్ బండారి భరత్ కీలక పాత్ర పోషించారు. ఈ విజయంపై కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

# రోటరీ క్లబ్ వరంగల్ వారు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కి కుర్చీలు బహుకరణ




**పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)ః** పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కి రోటరీ క్లబ్ వరంగల్ వారు 30 కుర్చీలను బహుకరించారని హాస్టల్ ఇన్చార్జి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా తెలిపారు. వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గవర్నర్ విజిట్ కార్యక్రమం సందర్భంగా వాటిని అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి లైబ్రరీ పుస్తకాలను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎస్ వి రాంప్రసాద్, ప్రెసిడెంట్ కొల్లూరి శివప్రసాద్, సెక్రెటరీ గాదె ఎల్లరాజు, ట్రెజరర్ గంట వేణుగోపాల్, డి. నర్సింహారావు, ఇతర రోటరియన్స్, ఎమ్మర్సి సీ సీ ఓ జయరాజ్, కేజీబీవీ సీ ఆర్ టి పద్మ,మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ గౌతమి, కేజీబీవీ ఇంటరాక్ట్ క్లబ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ సాయికి సౌత్ ఇండియా క్రాంతి పురస్కార్ అవార్డు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 13ః** గణపురం మండల కేంద్రం లో ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరవ సాయి కి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది గణపురం మండల కేంద్రనికి చెందిన సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల కుమారుడు సూర్యదేవర ఆరవ సాయి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు తనకు చిన్నతనం నుండే శ్లోకాలు పద్యాలు హనుమాన్ చాలీసా గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా ఇట్టే వల్లే వేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు ఇతనిక చిన్నతనం నుండే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మేనేజ్మెంట్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని ఇలాంటి పిల్లలను ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఇలాంటి పిల్లల్ని ప్రోత్సహించడం వల్ల పేరెంట్స్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది పేరెంట్స్ తీసుకునే శ్రద్ధ చాలా అద్భుతమని ఇలాగే ఇతర పేరెంట్స్ కూడా తమ తమ పిల్లల్ని భక్తి భావం పెంపొందే విధంగా క్రమశిక్షణ పెంపొందించే విధంగా లక్ష్య సాధన దిశగా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ కోరారు అలాగే కార్యక్రమానికి మేనేజ్మెంట్ టీచర్స్ పేరెంట్స్ హాజరై అబ్బాయికి శుభాకాంక్షలు తెలియజేశారు

# హార్టికల్చర్ జిల్లా కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారి హల్చలా

**-కిందిస్థాయి సిబ్బందిని తొక్కేయలని ఆరాటం అని వినికిడి**

**-సమయ పాలన లేదు తన అనుకున్నదే సమయం**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ జిల్లా అధికారి తన శాఖలో తనకిష్టమొచ్చినట్టుగా వ్యవహరించడమే కింది కాకుండా కింది స్థాయి సిబ్బందిని నానా ఇబ్బందులు పెడుతూ తన శాఖ అభివృద్ధికి కేటాయించిన నిధులను స్వాహా చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నట్టుగా సమాచారం,అక్కడ పనిచేసే సిబ్బంది రాత్రి సమయాల్లో కూడా పనిచేసే విధంగా హుకుం జారీ చేసినట్టుగా వినికిడి అభివృద్ధికి సంబంధించిన దాంట్లో ప్రతిదీ తన చేతివాటం లేకుండా ఏది నడవదని వినికిడి అభివృద్ధి పేరిట వ్యవసాయానికి సంబంధించిన తదితర డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ ఏ సబ్సిడీ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిదానిని ప్రతిఫలం తీసుకోకుండా లబ్ధిదారులకు చేరదని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే కాకుండా సంబంధిత శాఖ ఆడిట్ జరిగే సమయాల్లో దాని కంటే ముందు రైతులకు సంబంధించిన డాక్యుమెంట్లలో కింది స్థాయి సిబ్బంది సంతకాలు చేసినట్టుగా ఆశాఖలో వినిపిస్తున్న వాస్తవం, ఈ శాఖ కిందిస్థాయి సిబ్బంది రైతుకు సంబంధించిన వేలిముద్రలు మరియు సంతకాలు సిబ్బంది చేయాలని ఒత్తిడి చేశారని కిందిస్థాయి సిబ్బంది మనో వేదన వ్యక్తం చేసినట్టుగా సమాచారం, ఆ జిల్లా అధికారి బలవంతంగా తప్పుడు పనులు చేపిస్తున్నట్టుగా జిల్లాలో ఆ శాఖ అధికారిపై వినిపిస్తున్న వాస్తవ పరిస్థితులు, ఏదేమైనప్పటికీ ఒకే శాఖలో ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు తనకంటూ ఒక వలయాన్ని సృష్టించుకుని తనకెవరు సాటి లేరు అన్నట్టుగా వ్యవహరించడం ఆ శాఖ తీరుపట్ల సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం, సహజంగా ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించిన వ్యక్తి బదిలీపై వెళ్లడం సహజం కానీ ఉన్నత అధికారులను తన వైపు తిప్పుకొని నేనే రాజు నేనే మంత్రి అన్న విధంగా వ్యవహరిస్తున్న ఉద్యాన శాఖ అధికారిపై ఉన్నత అధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఆ శాఖ అధికారిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో విడిదినేని అశోక్





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్13:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు **కాంగ్రెస్ పార్టీ గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్** తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు అభిప్రాయాలకు న్యాయం చేయాలని పార్టీ బలోపేతానికి నిస్వార్ధంగా కృషి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు గణపురం మండలం బుద్ధారం చెందిన ఆయన గ్రామస్థాయి నుండే ప్రజలకు సేవ చేస్తూ 2006లో బుద్ధారం గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం తన సేవలు మండల ప్రజలు గుర్తించి మండల వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులు చేసిన. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిల్చానని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ విధంగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి తగిన మద్దతును ఇవ్వాలని అశోక్ విజ్ఞప్తి చేశారు.

## “గుర్తుకొస్తున్నాయి” 20 ఏళ్ల తర్వాత ఒక్క చోటికి పూర్వ విద్యార్థులు

**-గురువులను సన్మానించిన 2004-05 ఎస్సెస్సి బ్యాచ్ జెడ్పిహెచ్ఎస్ మొండ్రాయి పుర్వ విద్యార్థినివిద్యార్థులు**



**సంగెం,అక్టోబర్13(ప్రజాజ్యోతి):** 2004 -2005 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా జరుపుకున్నారు.యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని,చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు.మనం పాతిక సంవత్సరాల తరువాత ఎలా ఉంటాము,ముసలి తనం వస్తే మన ముఖం ఎలా ఉంటుంది.చిన్నప్పుడు గోళీలు ఆడుకున్న కుమారస్వామీ రవి నవీన్ రాజు ఇప్పుడు ఎలా ఉండి ఉంటారు.అప్పట్లో నేను రోజూ ఆటపట్టించిన రాధిక రాణి రింగుల జుట్టు రమ ఇంకా అలాగే ఉందా..ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తుంటారు.ఎందుకంటే ఇవన్నీ బాల్య జ్ఞాపకాలు.ఇప్పుడు కొన్ని ఏఐ యాప్‌లు వచ్చాయి. వాటిలో మన ఫోటో అప్‌లోడ్ చేస్తే భవిష్యత్‌లో మనం ఎలా ఉంటామో చెప్పేస్తాయి.ఇలాంటి యాప్స్ ఎన్ని వచ్చినా..అప్పటి స్నేహితులు అందర్నీ కలిసి వారితోముచ్చటిస్తూ..అలనాటిజ్ఞాపకాలునెమరువేసుకుంటుంటే.. ఆ అనుభూతి వర్ణణాతీతం.అందుకే ఇప్పుడు రీ యూనియన్ పేరుతో బాల్య మిత్రులు,ఒకే చోట చదువుకున్న వ్యక్తులు కలసి గెట్ టూ గెదర్‌లలు ఏర్పాటు చేసుకుంటున్నారు.తాజాగా అలాగే 10వ తరగతి వరకూ కలిసి చదువుకున్న విద్యార్థులు అందరూ 20 ఏళ్ల తరువాత కలుసుకున్నారు.చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధురస్మృతులు గుర్తుచేసుకున్నారు.తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు.ఈ రీ యూనియన్ వరంగల్ జిల్లా సంగెం మండలంలోని మొండ్రాయి గ్రామ జెడ్పిఎచ్ఎస్ లో జరిగింది.ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.ఈ కార్యక్రమ వేడుకల్లో ఉపాధ్యాయులు.. విద్యార్థిని విద్యార్థులు..పెరుబొయిన కుమారస్వామి యాదవ్,వేల్పుల రవి యాదవ్,కద్దూరి నరేష్,రాజు,రాజకుమార్,నవీన్,రాధికా,రజిత,రాణి,రమ,శోభరాణి,మానస,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు నిర్వహించిన

**మాజీ సర్పంచ్ పెంచల రవీందర్ దేవిశెట్టి లక్ష్మినర్సింహారావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పెంచల రవీందర్ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు దేవిశెట్టి లక్ష్మినరసింహారావు ఆధ్వర్యంలో తెలంగాణ తొలిశాసనసభపతి ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనచారి జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకను జరుపుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిరికొండ అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేకల మండి వద్ద మధుసూదానా చారి పుట్టినరోజు వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో రాజన్నల కుల సంఘం మేకల మండి వద్ద వర్షంలో సైతం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని రానున్న రోజుల్లో మళ్ళీ భూపాలపల్లి ఎమ్మెల్యేగా సిరికొండ మధుసూదనాచారిని గెలిపించుకుంటామని రాజన్నల కులస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,మొగిలి శీను,రాయగట్టయ్య,కొమురయ్య,రాజయ్య,మల్లయ్య,అంజయ్య, జన్నే సుమన్,ఎడ్ల విద్వత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 13:** గణపురం మండలం చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి కీ.శే శారదా దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు వారి వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల కేశవ్ రావ్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి సోసైటీ మాజీ ఛైర్మెన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి మాజీ సర్పంచ్ పెంచల రవీందర్ దాసరి సంపత్ ఉడుతా సాంబయ్య మాజీ ఎంపీటీసీ లు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీకి అంకితభావంతో పనిచేసే వారికి జిల్లా అధ్యక్ష పదవి కల్పించండి

**– మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీని సంస్థ గతంగా అంకితభావంతో బలోపేతం చేసే వారికి హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి కల్పించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ భవన్లో జిల్లా అధ్యక్ష పదవి ఎంపిక కోసం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల పరిశీలకులు నవ జ్యోతి పట్నాయక్, తో సమావేశంలో పాల్గొని అభిప్రాయ సేకరణ చేపట్టారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే నాయకత్వ లక్షణాలు ఉన్నవారికి హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎన్నికల పరిశీలకుల గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వాసవి చంద్రప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారేపల్లి రవీందర్, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి,డిటి రెడ్డి, సాధు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 13:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద, తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి యొక్క జన్మదిన వేడుకలు సిరికొండ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టినరోజు కేకులు కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సిరికొండ అభిమానులు బండారి రవి, తాళ్ల శశికాంత్ గౌడ్, శ్రీనివాస్, చందు, హాఫీస్ మరియు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మనమరాలు టెంకురాల అనన్యకు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు

**–టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ దంపతులు**



**ఎల్కతుర్తి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** వరంగల్ పట్టణంలోని టెంకురాల శ్రీధర్ దీక్షిత దంపతుల పెద్ద కూతురైన అనన్య కు తేదీ 14/11/2025 మంగళవారం జరిగే జన్మదిన శుభాకాంక్షలు ముందస్తుగా అమ్మమ్మ తాతయ్య దంపతులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భాస్కర్ మాట్లాడుతూ, విద్యాబుద్ధితో విరజిల్లుతూ సమాజ శ్రేయస్సు కొరకై సాగిపోవాలని తండ్రి పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని ఉదయించిన నీవు భవిష్యత్తు తరాలకు బాటసారివై ఉన్నత శిఖరాలను అవరోధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ నిండు మనసుతో దంపతులు దీవించి అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలుసిరిసంపదలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో చల్లగా ఉండాలని హింగే భాగ్యలక్ష్మి,భాస్కర్ దంపతులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థులు కమ్యూనికేషన్,సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవాలి




**హసన్ పర్తి, అక్టోబర్-13 (ప్రజాజ్యోతి):** కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్లో యం.బి.ఏ. విభాగం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఓరియంటేషన్ మరియు ఇండక్షన్ కార్యక్రమాన్ని సోమవారం సిల్వర్ జూబిలీ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ పి.కృష్ణమాచారి "వ్యక్తిత్వ వికాసం"పై ప్రసంగిస్తూ విద్యార్థులు కమ్యూనికేషన్, ఆవిష్కరణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. నాయకత్వం అంటే ఇతరులను ప్రేరేపించి ముందుకు నడిపించే శక్తి కావాలని అన్నారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ కిట్స్ యాజమాన్యం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ మాట్లాడుతూ నూతన సాంకేతికతలపై శిక్షణలు, సెమినార్లు నిర్వహిస్తూ విద్యార్థుల నైపుణ్యాలను పెంచుతున్నామన్నారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కొమల్‌రెడ్డి విద్యార్థులు స్వీయ ప్రేరణతో ముందుకు సాగి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.రమేష్‌రెడ్డి, డా. పి.సురేందర్, డా. డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయానికి విరాళం అందజేత



**వరంగల్ సిటీ, అక్టోబర్13 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని సింగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఉన్న శ్రీ కోటగండి పెద్దమ్మతల్లి దేవాలయమునకు తోడెం వెంకటయ్య (టీచర్) ముదిరాజు దర్వాజ (ద్వారం) నిర్మాణార్థముగా రూ. 25,016/- లు విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజు కుల పెద్దమనిషి ముత్యాల ఉప్పలయ్య ముఖ్య అతిథిగా హాజరై, దాతృత్వం చూపిన వెంకటయ్య ని అభినందించారు. సోమవారం అమ్మవారి సన్నిధిలో దర్వాజు స్థాపన (నిలబెట్టడం) ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ముదిరాజు సమాజ ప్రముఖులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ అధ్యక్షుడిగా మిరియాల శ్రీనివాస్ ఎన్నిక



**వరంగల్ సిటీ, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా మిరియాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా గుండు పూర్ణచందర్, ఉపాధ్యక్షుడిగా నెల్లూరు శ్రీనివాసరావు, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సోల శ్రీనివాస్, కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు శాగంటి స్వామి, షేక్ సాదిక్, ప్రధాన కార్యదర్శి కోటగిరి వీరన్న గౌడ్, సంయుక్త కార్యదర్శి కొండెం వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిలుగా వనం నర్సయ్య, గండ్రాతి రవీందర్, పల్లం కోటి, కొలిపాక యాకయ్య, ఆలువాల సారంగం, జక్కు రామకృష్ణ, సుతారి రాజేష్, కందగట్ల రాకేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రంగశాయిపేట డెవలప్మెంట్ కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ మిరియాల శ్రీనివాస్ ను కలిసి శాలువా కప్పి, మొక్కను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగ బండి శ్రీనివాస్ గుప్తా, బుడగ జంగాల కాలనీ అధ్యక్షుడు పస్తం బిక్షపతి, మంగళమ్మకుంట కాలనీ అధ్యక్షుడు తేలు రాకేష్, తెలంగాణ కాలనీ అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య మరియు కాలనీ వాసులు కటకం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చేతికందిన కొడుకును కబళించిన కారు

**- సోలిపురం యువకుడు దుర్మరణం**



**తరిగొప్పుల అక్టోబర్ 13 ప్రజాజ్యోతి:** మండలం కేంద్రం లో సోలిపురం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల యశ్వంత్ (23) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు.వివరాల్లోకి వెళ్తే యశ్వంత్ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డులో కాంట్రాక్టర్‌గా పనిచేస్తూ, నారపల్లి సమీపంలోని స్నేహితుడి తో కలిసి సైట్ విజిట్ పూర్తి చేసుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుకనుండి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని కారు బైక్ ను ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం జరిగింది.ప్రమాదంలో యశ్వంత్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో సహచరులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగానే అతను మృతి చెందాడు.మృతుని తండ్రి ఎర్రోళ్ల సిద్దయ్య సోలిపురం గ్రామ మాజీ సర్పంచ్. చేతికందిన కొడుకును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామం మొత్తం దుఃఖ సంద్రంగా మారింది.యశ్వంత్ అందరితో కలిసిమెలిసి మెలిగే, చురుకైన యువకుడిగా పేరు తెచ్చుకున్నాడు. అతని అకాల మరణం గ్రామ యువతను తీవ్రంగా కలచివేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

**-హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న టీఎస్ ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (డబ్ల్యూ) వరంగల్ వెస్ట్ విద్యార్థులు**

**హన్మకొండ 13 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్) %-% 2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది.విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ గోలి శ్రీలత గారు, సిబ్బంది అభినందించారు. "మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా



క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ పట్ల అంకిత భావం కలిగి ఉండాలి

**పవర్ గ్రిడ్ లో 'తల్లిపేరుతో ఒక మొక్క' 500 మొక్కల వృక్షారోపణ కార్యక్రమం**

**డీజీఎం రాములు**

**దామెర, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ పట్ల అంకిత భావం కలిగి ఉండాలని డీజీఎం రాములు తెలిపారు. సోమవారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని పవర్ గ్రిడ్ లో 'తల్లిపేరుతో ఒక మొక్క' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పవర్ గ్రిడ్ లో హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని 500 మొక్కల నాటి వృక్షారోపణ కార్యక్రమం చేపట్టారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మొక్కల వృక్షారోపణ.. పచ్చదన భవిష్యత్తు వైపు ముందడుగు వేద్దాం అని పిలుపునిచ్చి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక కీలకమైన అడుగుగా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో భారీ వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మొక్కలను నాటారు. ఈ పచ్చదన కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు భద్రతా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయి పథకం "ఒక పేడ్ మా కే నామ్" (తల్లిపేరుతో ఒక మొక్క) లో భాగంగా నిర్వహించబడింది. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ



తమ తల్లిపేరుతో ఒక చెట్టును నాటి, దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలోభాగస్వాములు కావాలని ప్రోత్సహించబడుతోంది. ఈ సందర్భంగా డీజీఎం రాములు మాట్లాడుతూ.. వృక్షాలు నాటడం అనేది పర్యావరణాన్ని కాపాడటానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి అత్యంత సమర్థవంతమైన మార్గం. ఈ కార్యక్రమం ద్వారా సబ్‌స్టేషన్ పరిసరాల్లో పచ్చదనం పెరగడమే కాకుండా, సమాజంలో పర్యావరణ బాధ్యతపై శక్తివంతమైన సందేశాన్ని వ్యాప్తి చేస్తుంది" అని తెలిపారు. ఓఈవృక్షారోపణకార్యక్రమం ద్వారా పర్యావరణంపైఅవగాహన ఎంపొందించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం ప్రధాన ఉద్దేశ్యం. ఇది పవర్‌గ్రిడ్ సంస్థ యొక్క సామాజిక బాధ్యత మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న అంకితభావాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులను చేర్చడం ద్వారా, ఈ కార్యక్రమం సామూహిక బాధ్యత భావాన్ని పెంపొందించింది. పచ్చదనం వైపు సమిష్టి కృషి ద్వారా శుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించవచ్చని డీజీఎం రాములుతెలిపారు.

# పంచకూట శివాలయంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచాకూట శివాలయం లో హనుమకొండ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం పురస్కరించుకొని ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ కు అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి స్వామి వారి శేష వస్త్రం తో



సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. కాకతీయుల కళా సంపద విచ్ఛిన్నం కాకుండా పునర్నిర్మించడం శుభ పరిణామమని అన్నారు. త్వరలోనే తిరిగి ఆలయాన్ని సందర్శిస్తానని పేర్కొన్నారు. వీరి వెంట ఆర్ ఐ ఫరూక్ మహమ్మద్, అర్చకులు శ్రావణ్ శర్మ, కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు

**శాయంపేట అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీసీ జేఏసీ జిల్లా సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మధుసూదనాచారి పనిచేస్తూ భూపాలపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి



చేశారని, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు వెన్నంటే ఉంటూ రాష్ట్ర సాధన ఉద్యమంలో సిరికొండ ప్రముఖ పాత్ర పోషించారని, సిరికొండ మధుసూదనాచారి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, సారయ్య, గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో సే నో టు డ్రగ్స్ కార్యక్రమం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ 13 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా మండల స్థాయిలో డ్రగ్ దుర్వినియోగ నిర్మూలనకు సంబంధించి పలు అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక చేయబడ్డాయి. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ,డి ఆర్ డి ఓ డిఆర్వీఎ , సిపిఓ వ్యవసాయ అధికారి, మహిళా, శిశు, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ అధికారి డి డబ్ల్యు ఓ , ప్రజా సంబంధాల అధికారి టడి పిఆర్ఓ, ఎఫ్ ఆర్ వో , కమ్యూనిటీ ఎడ్యుకేటర్ గారు మరియు సిబ్బంది కలిసి సే నో టు డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు.

# కటాక్షపూర్ మత్తడి కష్టాలు తీరినట్టే

**15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ 'కాజ్ వే' నిర్మాణం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణం పై నేషనల్ హైవేస్, సాగునీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**ఆత్మకూరు, అక్టోబర్ 13( ప్రజాజ్యోతి):** కటాక్షపూర్ మత్తడి కష్టాలు ప్రయాణికులకు ఇక తీరనున్నాయి. మత్తడి లో పడుతున్న గుంతలతో ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం అయ్యే వరకు 'కాజ్ వే' నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. జాతీయ రహదారి



కావటంతో రవాణా ఎక్కువ ఉండటం, క్రషర్లు, మట్టి క్వారీల కు సంబంధించిన లారీలు నిత్యం ఓవర్ లోడ్ తో వెళ్ళటం కారణంగా రోడ్డు తొందరగా గుంతలు పడుతున్నాయి. ఓవర్ లోడ్ లారీలపై దృష్టి పెడితేనే నూతనంగా నిర్మించే కాజ్ వే కాపాడగలమని స్థానికులు చెపుతున్నారు. "వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్ష పూర్ పెద్ద చెరువు మత్తడి పై కాజ్ వే నిర్మాణ పనులను రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కటాక్ష పూర్ చెరువులోకి వరద నీరు ఎక్కడి నుండి వస్తుందని, కాజ్ వే నిర్మాణం చేపట్టడానికి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై సాగునీటిపారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కటాక్ష పూర్ చెరువులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న మల్లంపల్లి వైపు నుంచి నీరు వచ్చి చేరుతుందని, దీంతో చెరువులో నీరు ఎక్కువగా ఉండి కిందకు ప్రవహిస్తుందని సాగునీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు సమాధానం ఇచ్చారు. కటాక్ష పూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు చర్యలు చేపడుతున్నట్లు జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పైనుండి వస్తున్న వరద నీరు కారణంగా రహదారి దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాజ్ వే నిర్మాణానికి ఎన్ని రోజుల సమయం పడుతుందని ఇరు శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కటాక్ష పూర్ వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాన్ని మళ్లించడం ద్వారానే కాజ్ వే నిర్మాణ పనులు సాధ్యమవుతుందన్నారు. కాజు వే నిర్మాణం కోసం కటాక్ష పూర్ చెరువు పై నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎలా కట్టడి చేయవచ్చునో సాగునీటి పారుదల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. వీలైనంత తొందరగా కాజ్ వే నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జాతీయ రహదారుల శాఖ డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్, సాగు నీటిపారుదల శాఖ డిఈ సునీత, ఏఈ వేణుగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ఉపాధ్యక్షుడు**

**- గంగం నరసింహారెడ్డి**

**నర్మెట అక్టోబర్ 13 ప్రజాజ్యోతి:** సోలిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్ర సిద్ధులు గారి కుమారుడు హైదరాబాద్ నగరంలో జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనివార్య కారణాల వల్ల స్వయంగా రాలేకపోయిన ఆయన ఆదేశాల మేరకు, జనగామ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డిసోలిపురం గ్రామానికి చేరుకునిమృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ యువ వయస్సులో ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడం చాలా బాధాకరమని, కుటుంబం ఎదుర్కొంటున్న వేదన అర్థం చేసుకోవడం కష్టమని, ఎర్ర సిద్ధులు గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, కాంగ్రెస్ కుటుంబం ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, దేవుడు వారికి ధైర్యం, ఓర్పు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మరణించిన యువకుడి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా



డీసీసీ జనరల్ సెక్రటరీ బ్యాంగి శివకుమార్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి, తరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వరాజు, తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, సోలిపురం శాఖ అధ్యక్షులు దండం ప్రకాష్, అబ్దుల్ నాగారం శాఖ అధ్యక్షులు కావటి సుధాకర్, నర్సాపూర్ శాఖ అధ్యక్షులు ఇరుముళ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఆర్. తో గుండెకు రక్షణ

**జిల్లా కలెక్టర్ : రిజ్వాన్ భాషా షేక్**

**జనగామజిల్లాప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సి.పి.ఆర్. పై ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్ లో జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమంపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశంనిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమం పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండె పోటుకు గురైన వారిని



సి.పి.ఆర్. తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్. పై అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న , డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు , సిపిఆర్ శిక్షకులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రైతులకు భూ పరిహారం డిపాజిట్ చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**- గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎన్ హెచ్ అధికారులు**



**హనుమకొండ / దామెర, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు.ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా ఈ మండలాల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ.7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ.6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షించారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్ హెచ్ పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 80 అర్జీలు

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ 13 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఆర్డీవో మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**హసన్‌పర్తి, అక్టోబర్-13 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో మరణించిన బొక్క రవికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డిమహేందర్‌రెడ్డికుటుంబానికిధైర్యంచెప్పిసాంత్వన తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ళపెల్లి తిరుపతి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, సిద్ధపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క చిరంజీవి, మల్లారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు గుండ సాంబయ్య, సిద్ధాపురం మాజీ సర్పంచ్ జనగాం కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక నిపుణులుగా సురేష్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** ఈనెల 15 నుండి 19 వరకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 23 సంవత్సరాల జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మునిగే సురేష్ ఎంపికయ్యారు. గతంలో కూడా సురేష్ ఎన్నో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సాంకేతికులుగా పనిచేయడం జరిగింది. వీరి ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ తుమ్మ నీరజ జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ తోట మంజుల, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్, కోశాధికారి ఆవుల అశోక్, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోరే సింగ్, కోశాధికారి కొండా రవి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలి

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోలు



కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులతో సమీక్షించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలుపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. సీజనల్, వైరల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని, వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి .ఎస్. వెంకన్న, డీఆర్డీఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఉండి ఆదుకుంటా

**బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు**

**దామెర, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** పరకాల నియోజక వర్గంలో ఆపదలో



ఉన్న వారికి అండగా ఉండి ఆదుకుంటానని బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు హామీ ఇచ్చారు. దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసి బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుర చందర్, గండు ముఖేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదల మధుకర్, భూత్ అధ్యక్షుడు కనుకుంట్ల క్రాంతి, బుచ్చిరెడ్డి, సదయ్య, లక్ష్మయ్య, శ్రీధర్, పరశురాం, నూకల రవీందర్, కనుకుంట్ల లక్ష్మణరావు, ఆకుల రవీందర్, కనుకుంట్ల శంకర్, కనుకుంట్ల రమేష్, ఎర్ర కొమురయ్య, లింగయ్య, రాజాలు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కుడా చైర్మన్ ఇనగాల

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ఛత్రపతి శివాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఓటర్స్ మద్దతు కోరుతూ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



# రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

**- శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది**

**- వరంగల్ ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీలకు జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరీశ్,ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతర మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను,దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇంచార్జి మంత్రి అమ్మ వార్ల పై ఉన్న భక్తితో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలు మూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధిపనులను పర్యవేక్షిస్తున్న ఇంచార్జి మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఒకేసమయంలో గుడి నిర్మాణం,అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని,పనులవిషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని గద్దెల విస్తరణలో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మహబూబాబాద్ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు.శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాది మంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇంచార్జి, స్థానికమంత్రి,జిల్లాఅధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు.పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తి స్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్నివిషయాలలో అధికారులకు తగుసూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర కేవలం రెండు ఏండ్లకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధిచేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం రూ. 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో రూ. 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయ వంతంగా పూర్తిచేస్తామని తెలిపారు. 2024లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్యకంటే 2026జనవరిలో జరిగే మహాజాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు బయలు దేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీశ్,ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఈఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్,పూజారులు, జిల్లాఅధికారులు,ఆర్కిటెక్చర్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయండి

**- డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**




**రామగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, ప్రాజెక్ట్ పురోగతిని మరింత వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో రామగుండం%-%3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్, ఓసిపి%-%2 ఉపరితల గని పనులు, సి%-%5 ఓబి (మట్టి వెలికితీత) పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాజెక్ట్ పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలంటే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతతో వ్యవహరించాలనీ, భద్రతతో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి సమన్వయంతో కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా ఆరు నెలల సమయం ఉన్నందున, నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన అడ్రియాల లాంగ్‌వాల్ గని ని సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్‌వోటు జీఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, రఘురామ్, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, పెంచలయ్య, సుధాకర్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె జన్మదినం సందర్భంగా
# మొక్కను నాటిన గౌడ సత్తన్న

**రామగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో సింగరేణి ఉద్యోగి, పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న ఆదివారం తన కుమార్తె వైష్ణవిలిలి పుట్టినరోజు సందర్భంగా సెంటనరీ కాలనీ మార్కెట్ ఏరియాలో మొక్కను నాటారు.



ఈ కార్యక్రమంలో రామగిరి ఏఎస్ఐ వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఒక్కొక్కరి చొరవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. సత్తన్న మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులను కేక్ కటింగ్ కంటే చెట్లు నాటుతూ జరుపుకోవడం వల్ల వారికి ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో బాకీ కార్డుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 ప్రజా జ్యోతిః** ఎల్లారెడ్డిపేట మండలం లోని బండలింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో బాకీ పడిన లిస్టును కార్డు రూపంలో ప్రాతి ఇంటిలో ప్రతి ఓటరుకు వివరించి పంపిణీ చేసినట్టు బడలింగంపల్లి మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాలరాజు నర్సగౌడ్ తెలిపారు.



# ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 38 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత,



గృహనిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4,డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూతల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి



లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చరవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి హే ఏమైనా చర్య

**నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి.**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబల రాజేందర్ మాదిగ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 13:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి హే ఏమైనా చర్య అని, దాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబల రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు .భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి నిరసిస్తూ సోమవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ, మాట్లాడుతూ అక్టోబర్ 7 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న విషయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడ్డారు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి అలాగే దాడి వెనుకున్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామ్య దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయస్థానంలో పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అంబాల నరేష్, టౌన్ అధ్యక్షులు పెర్క సాగర్,మంథని చందు, పల్లె బాపు, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, నేరమట్ల రామస్వామి, కాంపెల్లి రాజేశం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.